MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 21 -7-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# బోనమెత్తిన భాగ్యనగరం

- వాడవాడలా బోనాలతో ఊరేగింపులు..
- అమ్మవారికి చీరెసారె సమర్పణ..
- లాల్‌దర్వాజకు పోటెత్తిన భక్తులు
- సింహవాహినికి ప్రముఖుల పూజలు

ఆషాఢమాసం చివరి ఆదివారం రోజు భాగ్యనగరి బోనమెత్తింది.. వాడవాడలా మహిళలు కొనసాగించిన ఆచారాలతో హైదరాబాద్ కోలాహలంగా మారింది.. బోనాలతో ఊరేగింపుగా సంప్రదాయబద్ధంగా తరలివచ్చిన భక్తులతో ఆలయాల్లో సందడి నెలకొంది..ఎటుచూసినా వేపాకు తోరణాలు, డప్పుచప్పుళ్లు, అమ్మవార్ల పాటలు, భజనలతో రాజధాని నగరం హోరెత్తింది.. గల్లీ నుంచి గోల్కొండ దాకా.. బస్తీల నుంచి లాల్‌దర్వాజ దాకా.. అడుగడుగునా ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. పోతరాజుల విన్యాసాలు, తొట్టెలు, ఫలహారం బండ్ల ఊరేగింపులు, విద్యుద్దీపాల అలంకరణలో ఆహ్లాదకర పోటీ కనిపించింది.



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):

# నాణ్యమైన విద్యకు కేరాఫ్ 'ప్రభుత్వ పాఠశాలలు'

- ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్య బోధన
- నైపుణ్యాభివృద్ధి మరియు సృజనాత్మక కోసం నో బ్యాగ్ డే

3లో

# రూ. 1.64 కోట్లు కొల్లగొట్టి..

## అమెరికా ఫ్రీ మార్కెట్లో ట్రేడింగ్ అంటూ.. మోసం

## వ్యాపారిని ముంచిన సైబర్ నేరస్తులు



అమెరికన్ ఫ్రీ మార్కెట్ ట్రేడింగ్‌లో అధిక లాభాలొస్తాయంటూ నమ్మిస్తూ బీబీనగర్‌కు చెందిన ఓ వ్యాపారి వద్ద నుంచి సైబర్ నేరగాళ్లు రూ. 1.64 కోట్లు కాజేశారు. బీబీనగర్‌కు చెందిన బాధితుడు ఇంటర్‌నెట్ బ్రౌజ్ చేస్తుండగా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఐరన్‌ఎఫ్ఎక్స్‌వీఐపీ.కామ్ పేరుతో ఒక వెబ్‌సైట్ కన్పించింది. ఆ వెబ్‌సైట్‌ను పరిశీలించడంతో స్టాక్ మార్కెట్‌లో ఎంతో అనుభవం ఉండి..పటిష్టమైన వ్యవస్థగా నిర్వాహకులు చెప్పుకొన్నారు. దానిని నమ్మిన బాధితుడు ఆ వెబ్‌సైట్‌లో క్లిక్ చేసి తన పేరు రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. దీంతో యూజర్‌నేమ్, పాస్‌వర్డ్‌ను ఆ వెబ్‌సైట్ నిర్వాహకులు పంపించి వాట్సాప్ గ్రూప్‌లో బాధితుడి నెంబర్‌ను యాడ్ చేశారు. దీంతో

# రూ. 1.64 కోట్లు కొల్లగొట్టి..

తాను అడ్వయిజరీ రిప్రజెంటేటివ్‌నంటూ చెప్పుకొని ఏదైనా ఉంటే వాట్సాప్‌కు మెసేజ్ చేయాలని, తాను ఎప్పటికప్పుడు మెలుకువలు చెబుతానంటూ నమ్మించాడు. దీంతో బాధితుడు తన బ్యాంకు ఖాతా వివరాలతో ఆ వెబ్‌సైట్‌లో ట్రేడింగ్ అకౌంట్ ఓపెన్ చేశాడు. తరువాత ట్రేడింగ్ యాప్ అంటూ మరో లింక్‌ను ఇచ్చి యాప్‌ను డౌన్‌లోడ్ చేయించారు. ఆ తరువాత బాధితుడు రూ. 43 వేలు పెట్టుబడి పెట్టడంతో దానిని యూఎస్‌డీటీలోకి మార్చి, బాధితుడికి రూ. 4250 లాభం వచ్చిందంటూ అతడి ఖాతాకు పంపించాడు. దంతో నమ్మకం ఏర్పడ్డ బాధితుడు లక్షల్లో పెట్టుబడి పెట్టడం ప్రారంభించాడు. దీంతో మీరు పెట్టే పెట్టుబడి యూఎస్ ట్రీ మార్కెట్ ట్రేడింగ్‌లోకి మారుస్తామంటూ..మరింత పెట్టుబడులు పెడితే ఎక్కువ లాభాలు యూఎస్‌డీటీలో వస్తాయంటూ సైబర్‌నేరగాళ్లు నమ్మించారు. దీంతో ఐదారు దఫాలుగా రూ. లక్షల్లో పెట్టుబడి పెట్టాడు. స్క్రీన్‌పై సుమారు రూ. 3 లక్షల యూఎస్‌డీటీలతో మీ కౌంట్ నిండుగా ఉందంటూ సైబర్‌నేరగాళ్లు సూచించారు. వాటిని విత్‌డ్రా చేసుకోవడానికి బాధితుడు ప్రయత్నించడంతో 20 శాతం పన్ను చెల్లించి విత్ డ్రా చేసుకోవాలంటూ సూచించడంతో రూ. 50 లక్షలు సైబర్‌నేరగాళు చెప్పినట్లు ఆయా ఖాతాల్లో డిపాజిట్ చేశాడు. అయితే రెండు గంటల్లో విత్‌డ్రా చేసుకోవచ్చంటూ సూచించిన సైబర్‌నేరగాళ్లు ఆ తరువాత స్క్రీన్‌పై నుంచి ఆ నంబర్లను తొలగించారు. అప్పటికే సైబర్‌నేరగాళ్లు చెప్పిన ఆయా ఖాతాల్లో బాధితుడు 1,66,97,500 డిపాజిట్ చేశాడు. లాభంగా అందులో రూ.1,93,138 బాధితుడి ఖాతాలో సైబర్‌నేరగాళ్లు క్రెడిట్ చేశారు. రూ. 1.64 కోట్లు మోసపోయానని, పక్కా ప్లాన్‌తో మోసం చేశారంటూ బాధితుడు రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# బోనమెత్తిన భాగ్యనగరం

నగరంలోని ప్రధానమైన 29 దేవాలయాల వద్ద బోనాల ఉత్సవాలు ఆడంబరంగా జరిగాయి. ఇవే కాకుండా వివిధ ప్రాంతాల్లో ఉన్న సుమారు 360 ఆలయాల వద్ద ప్రజలు బోనాల జాతర వైభవంగా జరుపుకొన్నారు. తొట్టెలు, ఫలహారం బండ్ల ఊరేగింపులతో ఎటు చూసినా సందడే కనిపించింది. కొన్నిచోట్ల ఫలహారం బండ్లు సోమవారం తీస్తుండడంతో వాటిని అలంకరించడానికి ముందు నుంచే సిద్ధం చేస్తున్నారు. ఆదివారం లాల్‌దర్వాజ సింహవాహిని మహంకాళి అమ్మవారితో పాటు చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి, హరిబౌలి శ్రీ అక్కన్నమాదన్న, మేకలబండ శ్రీ నల్లపోచమ్మ, ఉప్పుగూడ శ్రీ మహంకాళి, బేలా ముత్యాలమ్మ, సుల్తాన్‌షాహి శ్రీజగదాంబ, మీరాలమండి శ్రీ మహాకాళేశ్వరీ, బేలా బంగారు మైసమ్మ, అలియాబాద్ దర్బార్ మైసమ్మ అమ్మవార్లను వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు దర్శించుకుని మొక్కులు సమర్పించుకున్నారు.

**లాల్‌దర్వాజలో బోనాల సందడి..**

తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన లాల్‌దర్వాజ బోనాల ఉత్సవాలను భక్తులు సాంప్రదాయ పద్ధతిలో భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. జంటనగరాలతో పాటు తెలంగాణలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. లాల్‌దర్వాజ సింహవాహిని మహంకాళి అమ్మవారి ఆలయంలో తెల్లవారుజామున నాలుగు గంటలకు బలిహరణ, అనంతరం మాజీ ఎంపీ దేవేందర్‌గౌడ్ కుటుంబసభ్యుల చేతులమీదుగా మహాభిషేకం జరిగింది. తర్వాత బోనాల సమర్పణ కార్యక్రమం మొదలైంది. బోనాల సందర్భంగా మహిళలు కొత్త మట్టి కుండకు పసుపు, కుంకుమ, వేప ఆకులతో అందంగా అలంకరణ చేసి ప్రత్యేకంగా తయారు చేసిన నైవేద్యం కుండలో పెట్టి కుండ పైన వెలిగించిన దీపంతో సాంప్రదాయ దుస్తులతో దేవాలయానికి చేరుకున్నారు. ఆలయం వద్ద బోనం సమర్పించే వారి కోసం ప్రత్యేకంగా క్యూ ఏర్పాటు చేశారు. పాస్‌లు ఉన్నవారికి, సామాన్య భక్తులకు మరో రెండు క్యూలైన్లను ఏర్పాటు చేశారు. ప్రముఖులను ఆలయ ప్రధాన మార్గంలో లోపలికి అనుమతి ఇచ్చి అమ్మవారి దర్శనం కల్పించారు. నెత్తిన బోనంతో జోగినిలు,శివసత్తులు పునకాలతో తరలివచ్చారు. వీరి ఆటపాటలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పోతరాజుల విన్యాసాలు చూపరులను అబ్బురపర్చాయి. బోనాల జాతర సందర్భంగా నగరంలోని పలుచోట్ల అమ్మవార్లకు ఉపముఖ్యమంత్రి



భట్టివిక్రమార్క, మంత్రులు పొన్నం, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్‌బాబు తదితరులతో పాటు పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పట్టువస్త్రాలు సమర్పించారు. సాయంత్రం ఆలయంలో శాంతి కల్యాణం నిర్వహించారు.

**ప్రజలు సుఖఃసంతోషాలతో జీవించాలి: ఎమ్మెల్సీ కవిత**

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సింహవాహిని మహంకాళి అమ్మవారిని దర్శించుకొని బంగారు బోనం సమర్పించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని కవిత కోరుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండి రైతులు సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేరు యశ్వంత్ కుమార్ కుమారుడు, లగ్గం సినిమా హీరో రాజేశ్‌ను ఎమ్మెల్సీ కవిత శాలువా కప్పి సన్మానించారు. కుటుంబ నేపథ్యంలో యువతను ఆకట్టుకునే విధంగా సినిమాను తీస్తున్నారని ప్రశంసించారు.

**అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు..**

బోనాల పండుగ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీహరి, కొండా సురేఖ,జూపల్లి కృష్ణారావు, ఎంపీలు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు గీతారెడ్డి, అంజన్‌కుమార్ యాదవ్, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తత్రేయ, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు లక్ష్మణ్, మాజీ మంత్రి డి.కె. అరుణ, ఎమ్మెల్యేలు రాజాసింగ్, రాకేశ్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.ం సినీహీరో మంచుమనోజ్, సింగర్స్ మధుప్రియ, మంగ్లీ, దివంగత నటుడు కృష్ణంరాజు భార్య శ్యామలాదేవి, తనికెళ్లభరణి తదితర సినీ ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# పోలీసులపై ముల్తానీల రాళ్ల దాడి


ఇచ్చోడ: అటవీ భూముల్లో మొక్కలు నాటడానికి అటవీ అధికారులు, పోలీసులు వెళ్లగా.. తమ భూముల్లో మొక్కలు నాటొద్దంటూ ముల్తానీలు(పోడు రైతులు) వారిపై రాళ్ల దాడి చేశారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం సిరిచెల్మ అటవీ పరిధిలోని కేశవపట్నం గ్రామంలో గత రెండు రోజులుగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆదివారం జరిగిన దాడిలో ఇచ్చోడ ఎస్ఐ సహా 8 మంది పోలీసులకు గాయాలయ్యావగా.. వారి వాహనం ధ్వంసం అయ్యింది. వెంటనే వారిని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. కాగా, ప్రతీ ఏటా ఈ అటవీ ప్రాంతంలో అధికారులు మొక్కలు నాటుతుంటారు. అందులో భాగంగానే శనివారం సిరిచెల్మ అటవీ పరిధిలోని 172, 174 కంపార్ట్‌మెంట్లలో మొక్కలు నాటేందుకు అధికారులు.. వారి భద్రత కోసం పోలీసులు వెళ్లారు. అక్కడి భూములు సాగు చేస్తున్న ముల్తానీలు.. నాటిన మొక్కలను పీకేసి ఆ భూములు తమవేనని, తమ భూముల్లో మొక్కలు నాటవద్దని అ?ధికారులతో వాగ్వాదానికి దిగారు. తమ జోలికి వస్తే ఇక్కడే కొడవళ్లతో ఆత్మహత్యలు చేసుకుంటామని.. అక్కడున్న మహిళా రైతులు బెదిరించడంతో అ?ధికారులు వెళ్లిపోయారు. తిరిగి ఆదివారం ఉదయం అధికారులు, పోలీసులు పకడ్బందీగా గ్రామానికి వెళ్లగా.. గ్రామస్థులంతా ఏకమై పోలీసులపై దాడి చేశారు. దీంతో కేశవపట్నంలో భారీగా పోలీసులను మోహరించారు. విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ ఇచ్చోడ పోలీసు స్టేషన్‌కు చేరుకుని పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ.. పోడు భూముల సమస్యపై అటవీ అధికారులతో చర్చలను కొనసాగించారు.

# ప్రియురాలితో సీక్రెట్‌గా పెళ్లి.. ఇప్పుడు మరో యువతితో ఎంగేజ్‌మెంట్!

వెంగళరావునగర్, జూలై 20: ప్రేమించిన యువతితో జరిగిన పెండ్లిని రహస్యంగా ఉంచి మరో యువతితో వివాహానికి సిద్ధమయ్యాడో ఓ వంచకుడు. ఆ విషయం తెలిసి నిలదీసేందుకు వెళ్తే.. బెదిరించాడు. దీంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. హైదరాబాద్‌లోని మధురానగర్ పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. అమీర్‌పేట ఎల్లారెడ్డిగూడలో నివాసించే ఓ యువతి(24) ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తుంది. రెండేళ్ల క్రితం జగిత్యాలకు చెందిన హరీశ్(25) ఆమెను ప్రేమిస్తున్నానని ప్రపోజ్ చేశాడు. హరీశ్‌ను ప్రేమను సదరు యువతి కూడా అంగీకరించింది. కొంతకాలం తర్వాత సదరు యువతిని హరీశ్ అమీర్‌పేట దుర్గమ్మ గుడిలో వివాహం కూడా చేసుకున్నాడు. అయితే ఆ విషయాన్ని ఎవరికీ చెప్పకుండా రహస్యంగా ఉంచాడు. పెళ్లి తర్వాత ఇద్దరూ కలిసి కాపురం కూడా పెట్టారు. ఈ క్రమంలో సదరు యువతి గర్భం దాలిస్తే బలవంతంగా అబార్షన్ కూడా చేయించాడు. అయితే ఇటీవల తన అమ్మమ్మకు ఆరోగ్యం బాగోలేదని చెప్పి ఊరెళ్లిన హరీశ్.. అక్కడ మరో అమ్మాయితో నిశ్చితార్థం చేసుకున్నాడు. ఆ ఫొటోలను అతని స్నేహితుల ద్వారా అందుకున్న సదరు యువతి.. హరీశ్ ఊరికి వెళ్లి అతని కుటుంబసభ్యులను కలిసింది.

# నాణ్యమైన విద్యకు కేరాఫ్ 'ప్రభుత్వ పాఠశాలలు'

- ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్య బోధన
- నైపుణ్యాభివృద్ధి మరియు సృజనాత్మక కోసం నో బ్యాగ్ డే



**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని సూరారం ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు ఎర్రయ్య అన్నారు. ఈ సందర్భంగా ఎర్రయ్య మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల్లో ఉత్తమ ఫలితాలు వస్తున్నాయని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించి ప్రైవేట్‌కు పంపకుండా ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులను చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల్లో అనుభవంగల ఉపాధ్యాయులతో బోధన ఉంటుందని, పిల్లలకు మధ్యాహ్న భోజనం అందిస్తారని అన్నారు. ఉచితంగా స్కూల్ యూనిఫామ్, నోటు పుస్తకాలు ఇస్తారని చెప్పారు. ప్రైవేట్ పాఠశాల్లో చేర్పిస్తే అడ్డగోలు ఫీజులు వసూలు చేస్తారని, అన్ని వసతులు కల్పిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చదివిస్తే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు.

**సృజనాత్మక కార్యక్రమాలతో 'నో బ్యాక్ డే'..**

"నో బ్యాగ్ డే" అనేది విద్యార్థులు తమ సాధారణ పాఠ్యపుస్తకాలు మరియు స్కూల్ బ్యాగులు లేకుండా పాఠశాలకు హాజరయ్యే రోజు. జాతీయ విద్యా విధానం 2020 అభ్యాసాన్ని మరింత ఆకర్షణీయంగా, ఒత్తిడి లేకుండా మరియు ఆచరణాత్మకంగా చేయడానికి "బ్యాగ్ లేని దినోత్సవం"ను ప్రవేశపెట్టింది. ఈ చొరవ నియమించబడిన రోజులకు పాఠ్యపుస్తకాలను తొలగించడం ద్వారా వృత్తిపరమైన బహిర్గతం, నైపుణ్యాభివృద్ధి మరియు సృజనాత్మక కార్యకలాపాలను ప్రోత్సహిస్తుంది. ఇది బట్టీ అభ్యాసం నుండి వాస్తవ ప్రపంచ అనువర్తనానికి దృష్టిని మారుస్తుంది, విద్యార్థులు స్థానిక చేతిపనులను అన్వేషించడానికి, ఆచరణాత్మక జ్ఞానాన్ని అభివృద్ధి చేయడానికి మరియు తరగతి గది వాతావరణానికి మించి విద్యను అనుభవించడానికి సహాయపడుతుంది.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- ఇండ్ల నిర్మాణం చేపట్టివారికి వెంటనే మొదటి దప డబ్బులు విడుదల చేయాలి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్




**భూదాన్ పోచంపల్లి, జూలై 20(క్రైమ్ మిర్రర్):** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని, నిర్మాణం చేపట్టిన వారికి వెంటనే మొదటి దప డబ్బులు విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయపల్లి సిపిఎం గ్రామ శాఖ సమావేశం కంజర్ల అశోక్ అద్యక్షతన జరుగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో అనేకమంది పేదలు నిరుపేదలు ఎలాంటి ఆధారం లేని వాళ్ళు నిలవ నీడ లేని వాళ్ళు చాలామంది ఉన్నారని వారందరికీ పార్టీలకతీతంగా ఇంటి స్థలం ఉండి ఇల్లు లేకున్నా, ఒకే ఇంట్లో ఇద్దరు ముగ్గురు కుటుంబాలు కాపురాలు ఉంటున్న వారికి మొదటి ప్రాధాన్యతగనే గుర్తించి ఇందిరమ్మండ్లను ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించారు. జిల్లాలో అక్కడక్కడ రాజకీయాలు చూస్తూ అర్హత ఉన్న ఇండ్లు ఇవ్వడం లేదని అన్నారు. ఇప్పటికైనా పారదర్శకంగా పేదలకు ఇల్లు మంజూరు చేయాలని సూచించారు. ప్రభుత్వం ఇండ్ల బునాది తీయగానే వెంటనే మొదటి దప బిల్లు ఇవ్వాలని లేకపోతే సొంత డబ్బులు పెట్టుకుని బునాది, బేస్మెంటు నిర్మాణం చేసే పరిస్థితిలో కూడా చాలామంది పేదలు లేరని అన్నారు. అలాంటి వారిని గుర్తించి ప్రభుత్వమే మెటీరియల్ ఇప్పియాలని అన్నారు. పిల్లాయపల్లి గ్రామంలో రోడ్లు మొత్తం దెబ్బతిని గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయి గుంతలను పూడ్చాలని నెల రోజుల క్రితం గ్రామపంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు ఇస్తే నేటికీ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. ఇప్పటికైనా రోడ్ల మరమ్మతులు చేపట్టాలని కోరారు. వర్షాకాలం సిజన్ కాబట్టి గ్రామాలలో ప్రజలకు సీజనల్ వ్యాధులు వచ్చే పరిస్థితి ఉన్నదని సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాల్లో పరిశుభ్రంగా ఉండే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని, గ్రామాలలో హెల్త్ క్యాంపులు కూడా నిర్వహించాలని నర్సింహ ప్రభుత్వానికి సూచించారు. ఈ సమావేశంలో సిపిఎం మాజీ డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి, శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి, శాఖ సభ్యులు పగిళ్ల మల్లారెడ్డి, కాగు నర్సింహ , బాత్కక బిక్షపతి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదిన వేడుకలు

**రాజపేట, జూలై 20(క్రైమ్ మిర్రర్):** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం రాజపేట మండల కేంద్రంలో గాంధీ చౌరస్తాలో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, జాల మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్, మాజి సర్పంచ్ బొంగును ఉప్పలయ్య, పట్టణ అధ్యక్షులు బేడిదే వీరేశం, మాజీ సర్పంచ్ ఎడ్ల రాంరెడ్డి, చెరుకు కనకయ్య,సోమలింగం, ఎర్రగొకుల చంద్రయ్య, టిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు మోత్కుపల్లి నవీన్, మండల యువజన ఉపాధ్యక్షులు పాండవులు బిక్షపతి, మండల సోషల్ మీడియా అధ్యక్షులు గంధ మల్ల సురేష్,గ్రామ శాఖ అధ్యక్షులు ఎమ్మ భాస్కర్, తాడూరి రవి, యువజన నాయకులు గజ్జల రాజు, వరిమాడ్ల బాలకృష్ణ, మోత్కుపల్లి బాలకృష్ణ,తుమ్మ ప్రశాంత్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కార్యకర్త అశోక్ ను పరామర్శించిన బిజెపి నాయకులు



**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి,వేములపల్లి:** నల్గొండ జిల్లా వేములపల్లి మండలం పరిధిలోని ఆమనగల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత గౌరోజు అశోక్ ఇటీవల అనారోగ్యానికి గురై జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గ్రామ ప్రజలు,సోషల్ మీడియా ద్వారా విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు పేరబోయిన సైదులు, మానుపూరి పురుషోత్తం,షేక్ జానీ ఆస్పత్రికి చేరుకొని అశోక్ ను పరామర్శించారు. అనంతరం డాక్టర్లను కలిసి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అశోక్...ఆరోగ్య యోగక్షేమాలు ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పింఛన్ లు ఇవ్వాలి

- సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్



**యాదాద్రి భువనగిరి, జూలై 20(క్రైమ్ మిర్రర్):** సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ కుటుంబ యజమాని భర్తను కోల్పోయి కొన్ని సంవత్సరాలు గడుస్తున్న మహిళలకు ఆసరా పింఛన్ అందడం లేదు ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారు కావున ఆఫీసుల చుట్టూ తిప్పించుకుంటు కాలయాపన చేస్తూనా అధికారుల పై చర్యలు తీసుకోవాలని ఇప్పటికైన మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్క మహిళలకు ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటన ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.


# సీఎం రేవంత్ పై ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాటలు వాస్తవం



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలు వాస్తవం అని మునుగోడు మాజీ సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు అన్నారు..నేనే 2035 వరకు ముఖ్యమంత్రిని అనడం వాస్తవం కాదని, అధిష్టానం పై ఉంటుందన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.

# కానుకుంటలో అక్రమ నిర్మాణం

### నోటీసులు పట్టించుకోని నిర్వాహకులు





**క్రైమ్ మిర్రర్ పటాన్ చెరు ప్రతినిధి -** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 342, 275లో సుమారు 5 ఎకరాలకు పై విస్తీర్ణంలో గరుడ క్రికెట్ స్టేడియం, రిసార్ట్ పేరిట భారీ నిర్మాణం యచేతగా కొనసాగుతోంది. దాదాపు సంవత్సరం నుంచి సాగుతున్న ఈ పనులకు అవసరమైన అనుమతులు పొందలేదని పంచాయతీ అధికారులు తెలిపారు. పంచాయతీ పలుమార్లు నోటీసులు జారీ చేసి పనులను ఆపాలని హెచ్చరించినా నిర్వాహకులు పట్టించుకోకుండా వేగంగా పనులు సాగిస్తున్నారు. అనుమతులు లేకుండా నిర్మాణం కొనసాగించడం చట్టవిరుద్ధం. అవసరమైన పత్రాలు అందించకపోతే చర్యలు తప్పవు. ఈ విషయాన్ని మా పై అధికారుల దృష్టికి తీసుకువెల్లి చర్యలు తీసుకుంటాం.. అని కానుకుంట గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయశాంతి తెలిపారు.

# ఆరోగ్యవంతమైన గిరిజన తండాల ఏర్పాటే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యం


### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి




**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి నియోజకవర్గంలో ఆరోగ్యవంతమైన గిరిజన తండాలే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సురక్షిత మినరల్ వాటర్ ప్లాంట్ లను ఏర్పాటు చేస్తున్నట్లు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. వెల్దండ మండలం గానుగట్టు తండాలో ఐక్యత ఫౌండేషన్ సహకారంతో రూ. 3 లక్షలు వెచ్చించి మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టారు. ఆదివారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్లాంట్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...వెనకబడిన గిరిజన తండాల అభివృద్ధికి తనవంతు సహకారం అందించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని, చాలా ప్రాంతాల్లో సరైన నీటిశుద్ధి వనరులు లేక ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని చాలా గ్రామాలు తండాల్లో నేటికీ సాధారణ నీటిని ప్రజలు తాగుతున్నారని దీంతో అనారోగ్యాల పాలవుతున్నారని తనకు దృష్టికి రావడంతో ప్రతి తండాకు శుద్ధమైన త్రాగునీటిని అందించి, ఆరోగ్యవంతమైన గిరిజన తండాలే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ సేవలు ముందుకు సాగుతున్నాయని అందులో భాగంగానే గానుగట్టు తండాలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.తండా అభివృద్ధికి అడిగిన వెంటనే తమ సమస్యలు తీరుస్తున్న సుంకిరెడ్డి గారికి ఎల్లప్పుడు రుణపడి ఉంటామని, గానుగట్టు తండాలో వెంకటేశ్వరస్వామి దేవాలయానికి గత పర్యటనలో రూ.5 లక్షల విరాళం అందించి దేవాలయ అభివృద్ధికి సహకారం అందించారని, ఆరోజు త్రాగునీటి సమస్య గురించి చెప్పగా వెంటనే స్పందించి రూ.3 లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి తండా దాహార్తి తీరుస్తున్నందుకు తండావాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి శాంతి గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ పత్యనాయక్, మాజీ ఉప సర్పంచ్ రమేష్, స్థానిక నాయకులు లోక్య, భక్య, రాజు, బీక్య, పరమేష్, తరుణ్స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆగిన లారీని కారు డి





**పెబ్బేరు (క్రైమ్ మిర్రర్). జూలై 20:** పెబ్బేరు మండల కేంద్రంలో రంగాపూర్ గ్రామం దగ్గర శనివారం రాత్రి ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టిందని ఎస్సై యుగంధర్ రెడ్డి తెలిపారు.

ఫిర్యాదుదారుడైన దూదేకుల ఖాసీమ్ తండ్రి లేటు ఖాసీమ్ సాహెబ్,నివాసం:ఉద్యోగ నగర్, కర్నూలు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఖాసిమ్ కు ముగ్గురు కుమారులు. ఫిర్యాదుదారుడు యొక్క తమ్ముడు దూదేకుల చిన్న తండ్రి .లేట్ కాసిం సాహెబ్, వయసు 37 సంవత్సరాలు షాద్నగర్ లో %ఎంఅ% ల్యాబ్ ప్రైవేటు ఉద్యోగం చేస్తూ ఉండేవాడు మరియు అతని భార్య పద్మప్రియ కెనరా బ్యాంక్ చించోడు బ్రాంచ్లో ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వర్తిస్తూ ఇద్దరు షాద్నగర్ లోనే ఉండేవారు. శనివారం రాత్రి కారు లో వారి సొంత గ్రామం కర్నూలు కు వెళుచుండగా మార్గమధ్యలో రంగాపూర్ గ్రామ శివారులోని సందర్శిని హెూటల్ దగ్గర %చీఎ%- 44 రోడ్డుపై పై డివైడర్ సైడు ఎలాంటి సిగ్నల్స్ వేయకుండా ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండ ఆపిన లారీని ఢీకొట్టడం వల్ల కారులో. చిన్న తలకు. ముఖానికి బలమైన రక్త గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు . పక్కన అతని భార్య పద్మప్రియకు ఎడమ కాలు తొడ భాగంలో విరిగి ముఖానికి రక్త గాయాలు కాగా వారిని 108 అంబులెన్స్ ద్వారా వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరియు పద్మప్రియా నూ మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలులోని కిమ్స్ హాస్పిటల్ కు తరలించారు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు చిన్న. బాడీ అప్పగించడం జరిగిందని ఎస్ఐ యుగేందర్ రెడ్డి తెలిపారు



# ఘనంగా మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం, జూలై 20(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ఉద్యమకారుడు మాజీ ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ కర్నే ప్రభాకర్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాచకొండ రవి, కొండ గిరి గౌడ్, చౌట బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో నారాయణపురం మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ కార్యకర్తలు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, లారీ బిక్షం, వడ్డేపల్లి రాములు, పాశం కృష్ణ, ఏర్పుల అంజమ్మ, గుండమ్మల సతీష్ కుమార్, బొడ్డుపల్లి గాలయ్యా, చిలివేరు శంకర్ , జక్కడి యాదిరెడ్డి, రాసాల వెంకటేష్, ఉప్పల శ్రీను, ఉప్పల ఆంజనేయులు, చిలువేరు ముత్యాలు, చింతకింది ఉష, సికీలా మెట్ల ప్రభాకర్, సుధాకర్, కొప్పు రామకృష్ణ పాల్గొన్నారు.

# కాటేపల్లి టైర్ల కంపెనీని పరిశీలించిన

### ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**మోట కొండూరు, జూలై 20(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలం కాటేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన టైర్ల కంపెనీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఆయిలయ్య సందర్శించారు. తాజాగా పలు యూట్యూబ్ సోషల్ మీడియాలో వచ్చిన కథనాలను ఆధారంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే స్వయంగా క్షేత్రస్థాయిలో కంపెనీని పరిశీలించారు అక్కడ జరిగే క్రియలను పరిశీలించారు. రైతులకు ఎంతవరకు ఇబ్బంది కలుగుతుందని, కంపెనీ ఏర్పాటుకు గతంలో పర్మిషన్ తీసుకున్నారా ఇప్పటి ప్రభుత్వంలో పర్మిషన్ తీసుకున్నారా అడిగి తెలుసుకున్నారు. .. గతంలో తీసుకున్న పర్మిషన్ పై కంపెనీ ఏర్పాటు అయితే ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంపై తమపై తమ ముఖ్యమంత్రి పై ఆరోపణలు చేయడం సరికాదన్నారు.. అప్పటి గ్రామ పంచాయతీ సెక్రెటరీ సర్పంచి గ్రామసభల ద్వారా ఆ కంపెనీ ఏర్పాటు కోసం అనుమతులు ఇవ్వడంతో పాటు అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. కంపెనీలో అన్ని ప్రక్రియలను పరిశీలించారు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి పొల్యూషన్ బోర్డ్ అధికారులతో పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఈ ప్రాంతంలో ఏర్పడిన కంపెనీల పరిమిషన్స్ పై , జరుగుతున్న కాలుష్యంపై పూర్తి విచారణ జరపాలని , ఒకవేళ ఈ కంపెనీ ద్వారా ప్రమాదం జరిగే అవకాశం ఉంటే కంపెని మూసివేయాలన్నారు.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** మండలంలోని శివన్నగూడెం గ్రామపంచాయతీ కార్మికుడిగా పనిచేస్తున్న, ఇరిగి మల్లయ్య ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు. గత కొన్ని సంవత్సరాల నుండి గ్రామంలో పని చేసిన ఆయన, మరణానికి గ్రామస్థులు, సహచరులు, స్థానిక నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శివన్నగూడ శ్రీ నీలకంఠ రామస్వామి దేవస్థాన చైర్మన్, స్థానిక నాయకులు రాపోలు యాదగిరి మల్లయ్య కుటుంబానికి ఆసరాగా నిలిచారు. 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. ఆయనతో పాటు శివన్నగూడ గ్రామ మాజీ సర్పంచ్ చిట్యాల సబితాయాదగిరి రెడ్డి అయిదు రూపాయలు, దహన సంస్కారాల ఖర్చులకు అందించారు. మల్లయ్య కుటుంబం మొదటి నుండే నిరుపేద కుటుంబం కావున, నాయకులు, స్థానికులు, దాతలు ఆ కుటుంబానికి సాయం అందించాల్సిందిగా కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ



సర్పంచ్ చెరుకు లింగంగౌడ్, దేవస్థాన చైర్మన్ మోర నరసింహ, ఉడుతల యాదయ్య తదితరులు పాల్గొని, మల్లయ్య ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

# యువత స్వయం ఉపాధితో ముందుకు సాగాలి

**సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** నేటి పోటీ యుగంలో యువత తాము ఎంచుకున్న రంగంలో స్వయం ఉపాధితో రాణించడం హర్షించదగ్గ విషయమని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. వ్యాపారం చిన్నదైనా ఆత్మవిశ్వాసంతో మొదలుపెట్టి ముందుకు వెళ్తేనే పెద్దస్థాయిలో విజయాలు సొంతమవుతాయని అన్నారు. ఆమనగల్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలే మల్లయ్య కుమారుడు నూతనంగా ఏర్పాటు చేసిన టీ పాయింట్ ప్రారంభోత్సవానికి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి మార్గాన్ని ఎంచుకుని వ్యాపారాన్ని ప్రారంభించడం అభిందనీయమని, చిన్న స్థాయి వ్యాపారాలు కూడా ఆత్మవిశ్వాసంతో చేస్తే పెద్ద స్థాయిలో విజయాలకు నాంది అవుతాయని అన్నారు. యువత స్వయంగా ఉపాధి అవకాశాలు వెతుక్కుని ముందుకు సాగితేనే వారి భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని, ఉద్యోగ అన్వేషణతో పాటు స్వయం



మార్గాలను కూడా యువత దృష్టిలో ఉంచుకొని వారి భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టీ పాయింట్ యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మండ్లి రాములు, నాయకులు మల్లేష్ నాయక్, కొండల్ యాదవ్, గుండ్రాతి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తమవుతున్న- బీజేపీ మండల శాఖ

**సంస్థాన్ నారాయణపూర%శీ%, జూలై 20(క్రైమ్ మిర్రర్):** స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడుతున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ ఆధ్వర్యంలో నేడు సర్వేల్, పుట్టపాక,పల్లగట్టు తండాల ఎంపీటీసీల పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి పాల్గొని మాట్లాడుతూ మండలంలోని జడ్పిటిసి,ఎంపీపి గెలవడం కోసం మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవాలని అన్ని గ్రామాల కార్యకర్తలు సన్నద్ధం కావాలని దానికోసం నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ,రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు గుర్తు చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ఆదరించడం కోసం కార్యకర్తలు కార్యోన్ముకులు కావాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,భాస్కర నరసింహ గౌడ్,నందగిరి జగత్ కుమార్,గుండె మల్లేష్ యాదవ్,కట్కూరి లక్ష్మి-వెంకటేష్ గౌడ్, నెల్లికంటి శ్రీశైలం యాదవ్, నెల్లికంటి నరసింహ,వాంకుడోత్ హాథిరాం నాయక్, కేలోత్ సంపత్ కుమార్, గూడెల్లి బాలరాజ్, గజం భద్రయ్య, కట్కూరి భాస్కర్, కొలను చంద్రమౌళి, సూర్య నాయక్, ప్రవీణ్ నాయక్, సిల్వేరు కృష్ణయ్య, గుర్రం భాస్కర్,గంజి మల్లేశం, చెరుపల్లి రాజా





రమేష్,శివ,సుమన్,మహేష్,రాజేష్, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



# నిరుపేద కుటుంబానికి సిమెంటు సహాయం

**దంటికి అశోక్ యాదవ్**

**సంస్థాన్ నారాయణపురం, జూలై 20(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని మహమ్మదాబాద్ గ్రామంలోని ఉప్పరి ఉషయ్య, ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి డబ్బులు లేకపోవడంతో మహ్మదాబాద్ యువసేన నాయకులు అదే గ్రామానికి చెందిన అశోక్ యాదవ్ కు విషయాన్ని చేరవేయగా వెంటనే స్పందించి 20 బస్తాల సిమెంటు దాతగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ యాదవ్ మాట్లాడుతూ ఇలాంటి నిరుపేదలకు నేను సహాయం చేయడం నాకు సంతోషంగా ఉందని పేర్కొన్నారు ఎంతోమంది గూడు లేకుండా జీవనం కొనసాగిస్తున్నారు ఇలాంటి గూడుకు నా నుండి సహాయం అందడం గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువసేన గౌరవాధ్యక్షులు చిలకం వెంకటేష్, పచ్చిపాల మల్లేష్,చిలకం మహేష్, అధ్యక్షులు పచ్చిపాల సతీష్, ఉపాధ్యక్షులు కడారి విక్రమ్, సభ్యులు నల్ల రవీందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,చిలకం మధు, విగ్నేష్, బన్నీ ,వినయ్, నరేష్, శివ, శ్రీకాంత్ ,సన్నీ, భరత్, అరవింద్,మల్లీ,శరత్ తదితరులు పాల్గొన్నారు.

# రుచి ఫుడ్ కోర్టును ప్రారంభించిన రాచాల

**పెబ్బేరు( క్రైమ్ మిర్రర్)జులై 20:** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన రుచి ఫుడ్ కోర్టును బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆదివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు. ఆయన మాట్లాడుతూ రుచికరమైన భోజనం అందించి ప్రజలకు హాని కలగకుండా చూడాలని దేవర శివ. యజమానికి ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, కార్యదర్శి బత్తుల జితేందర్ గౌడ్, సంపత్ కుమార్ రెడ్డి, చెలిమిల్ల రామన్ గౌడ్, యశ్వంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమ సమయంలో జీరో గా
# ఉన్న మీరు వేల కోట్లు ఎలా సంపాదించారు...?

- 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మీరు చేసిన అరాచకాలు ఎన్నో ఎన్నెన్నో
- కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఓరవలేకపోతున్నారు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు పైన చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కుత్బుల్లాపూర్, జూలై 20 (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, మాజీ ఎమ్మెల్యే %డ% మల్కాజ్గిరి నియోజకవర్గ ఇంచార్జి మైనంపల్లి హనుమంత్ రావు పై కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ బహదూర్ పల్లి కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు సాదు యాదవ్ పత్రికాముఖంగా తెలియజేశారు. ఈ సందర్భంగా సాదు యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు మైనంపల్లి హనుమంత్ రావు ని అయన మోచేతి నీళ్లు తగిన మీరు ఆయనని అనేంత స్థాయి మీకు లేదు తెలంగాణ ఉద్యమం చేసినపుడు మీది ఎ స్థాయి మరి ఇప్పుడు మీదగ్గరా వేల కోట్ల ఎల? సంపాదించారు. అలాగే తెలంగాణ ఉద్యమ నాయకులకు మీరు చేసింది శూన్యం...కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనుల వల్ల ఓర్వలేక లేని పోనీ ఆరోపణలు చేస్తున్న బి ఆర్ ఎస్ నాయకులకు త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు తొందర్లోనే ఉన్నాయని హెచ్చరించారు. మి ప్రభుత్వం 10 సంవత్సరాలు ప్రజలకు చేసింది శూన్యం. మా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఫ్రీ బస్సు ,ఉచిత కరెంటు ,రైతు రుణమాఫీ , ఇందిరమ్మ ఇల్లు,పేద ప్రజలు కడుపు నిండా అన్నం తినాలి అనే సంకల్పంతో ప్రతి ఒక్కరికి సన్న బియ్యం ఇవ్వడం జరిగింది. బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించింది మా ప్రభుత్వం, ఇవన్నీ చూసి ఓర్వలేక ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారు. కాబట్టి ఇకనైనా మీరు అసభ్యకరమైన పదాలు వాడితే చూస్తూ ఊరుకోము తస్మాత్ జాగ్రత్త అని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ అధ్యక్షులు కుమార్ యాదవ్, పిట్ల శ్రీనివాస్ ,అచ్చనాయక్, సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.




# రాహుల్ వ్యాఖ్యలు అర్థరహితం

- ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ 4స్థానం మోడీజీ కృషి వల్లనే
- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.

**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** మేక్ ఇండియా పేరుతో చైనా నుండి విడిభాగాలు తెచ్చి ఇండియాలో అసెంబుల్ చేస్తున్నారని భారతదేశంలో తయారయ్యే 80శాతం ఎలెక్ట్రానిక్ వస్తువులు చైనా నుండి దిగుమతి చేసుకుంటున్నవేనని సొంత దేశం పరువు తీసే విధంగా రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు.ఆత్మ నిర్భర్ లో భాగంగా మేక్ ఇండియా, మేడ్ ఇండియా స్కిల్ ఇండియా పేరుతో స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేస్తున్న భారత ఉత్పత్తులకు ప్రపంచంలో అత్యంత ఆదరణ పెరుగుతుందని దీనిని జీర్ణించుకోలేక కాంగ్రెస్ నాయకులు చౌకబారు విమర్శలు చేస్తున్నారని అన్నారు.60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో భారత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉంటే మోడీజీ ప్రధాని అయ్యాక పదకొండేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ నాలుగవ స్థానానికి చేరుకున్న విషయం రాహుల్ గాంధీ గుర్తెరగాలి అన్నారు. కాంగ్రెస్ హయంలో దేశ రక్షణకు సంబంధించిన ఆయుధాలు కావాలన్న సెల్ ఫోన్లు కావాలన్న విదేశాల మీద ఆధార పడి దిగి చేసుకున్నాని కానీ ఇప్పుడు భారతదేశంలో తయారు చేస్తున్న ఉత్పత్తులు ఐ ఫోన్లకు, ఆయుధ సంపత్తికి విపరీతమైన డిమాండ్ పెరిగిందన్న విషయం తెలుసుకోవాలని అన్నారు. దేశాన్ని,ధర్మాన్ని, భారత ప్రజాస్వామ్యాన్ని,రాజ్యాంగబద్ధంగా స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలను అవమాన పరచడం రాహుల్ గాంధీకి అలవాటైందని అన్నారు. ఇలాంటి రాజకీయ పరిపక్వత లేని దేశభక్తి లేని నాయకులను భావి ప్రధానిగా కాంగ్రెస్ పార్టీకి ఊహించుకోవడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు.



# దూదేకుల సంఘం ఖమ్మం జిల్లా నూతన కమిటీ నియామకం

-జిల్లా అధ్యక్షులుగా షేక్ సలీం వర్కింగ్ ప్రెసిడెంట్ గా షేక్ లతీఫ్

**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా కొణిజర్ల మండలానికి చెందిన గ్రామీణ వైద్యులు దూదేకుల సంఘ సీనియర్ నాయకులు షేక్ సలీం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఖమ్మం పట్టణం త్రీ టౌన్ ఏరియాకు చెందిన ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ లతీఫ్ ను దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గా కోర్ కమిటీ సభ్యులు గా నియమించారు.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బడేసాహెబ్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో సంఘం బలోపేతం కోసం సలీం లతీఫ్ పాటుపడాలని దివంగత నేత పకీర్ సాహెబ్ గాలీబ్ సాహెబ్ యొక్క ఆశయాలు సాధించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ పుల్లా సాహెబ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ మీరా గోపాలపురం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహమ్మద్ అబ్దుల్ కలాం రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాషా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్ కైకొండాయిగూడెం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ సుభాని బాబు జిల్లా యూత్ అధ్యక్షులు షేక్ నాగ సైదులు జిల్లా జాయింట్ సెక్రెటరీ షేక్ సిద్ధిక్ జిల్లా నాయకులు షేక్ మస్తాన్ వలి కోటపాడు తదితరులు హాజరయ్యారు.







# చౌటుప్పల్ క్లాత్ & రెడిమేడ్ అసోసియేషన్ విదేశీ పర్యటన

- స్వాగతం పలికిన ఇండేనేషియా లోని బాలి నగరవాసులు

**చౌటుప్పల్, జూలై 20(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని చౌటుప్పల్ క్లాత్%డ% రెడీమేడ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఇండేనేషియా( బాలి) వియత్నాం దేశానికి విదేశీ పర్యటనకు బయలుదేరారు. ఆదివారం ఇండేనేషియా( బాలి) నగరవాసులు చౌటుప్పల్ క్లాత్%డ% రెడీమేడ్ అసోసియేషన్ వారి స్వాగతం పలికారు.

# వేధింపులతో దివ్యాంగురాలి ఆత్మహత్య

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** వేధింపులతో దివ్యాంగురాలి ఆత్మహత్య ఘటన మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం అల్మాస్గూడ లో నివాసం ఉండే తన్నీరు ఏడుకొండలకు ఇద్దరు కుమార్తెలు, ఒక కొడుకు సంతానమని ఇతని పెద్ద కుమార్తెకు మాటలు రావు చెవులు వినపడని 21 సంవత్సరాల యువతి టైలర్ పని చేసుకునేదని వీరి ఇంటి ముందు ఉండే శ్రీకాంత్ అనే యువకుడి వేధింపులతో తన కూతురు ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని విచారణ చేపడుతున్నామని ఒక ప్రకటనలో ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపారు.

# ప్రకాశ్‌నగర్‌లో అపోలో రీచ్ మెగా వైద్య శిబిరం

- 200 మందికి ఉచిత వైద్య పరీక్షలు.. ఔషధాలు పంపిణీ

**మిర్యాలగూడ, జూలై 20(క్రైమ్ మిర్రర్):** అపోలో రీచ్ హాస్పిటల్స్ మిర్యాలగూడ వారు ప్రజారోగ్యం పట్ల తమ సామాజిక బాధ్యతనెరుగుతూ ఆదివారం స్థానిక ప్రకాశ్‌నగర్ 9, 10వ వార్డుల్లో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ మెడికల్ క్యాంప్‌లో సుమారు 200 మందికి ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ, జనరల్ టెస్టులు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లు అవగాహన కల్పించారు. అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అపోలో రీచ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ అభిజిత్ మాట్లాడుతూ, “గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఈ విధంగా తరచూ శిబిరాలు నిర్వహిస్తున్నాం” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు లోహిత్, నవీన్, ప్రాద్యుమ్‌లు వైద్య సేవలు అందించగా, స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ భీమా నాయక్, చక్రి, రాధాకృష్ణ, బాబు నాయక్‌లు పాల్గొన్నారు.





బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ, 26వ డివిజన్లో బోనాల ఉత్సవాలలో పాల్గొన్న మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, ఎఐసిసి కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి (బాలాపూర్ క్రైమ్ మిర్రర్)

# దున్నపోతుల గండి ఎత్తిపోతల పనులు వేగవంతం చేయాలి

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, జూలై 20 (క్రైమ్ మిర్రర్):** మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి మండల శివారులో నిర్మాణంలో ఉన్న దున్నపోతుల గండి ఎత్తిపోతల పథకం పనులను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా బిఎల్ఆర్ ఇరిగేషన్ అధికారులతో కలిసి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించి, పలు కీలక సూచనలు చేశారు. పథకం పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించిన ఆయన, నాగార్జునసాగర్ ఎడమకాల్వ ఆయకట్టులోని చివరి భూములకు అంచనా ప్రకారం 12,236 ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఈ పథకం ప్రారంభించామని గుర్తుచేశారు. రైతులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రాజెక్టు పనుల్లో మరింత జాప్యం జరిగితే రైతులకు నష్టం వాటిల్లుతుందని హెచ్చరించారు. ఈ పరిశీలనలో నీటిపారుదల శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్ తదితరులు ఎమ్మెల్యేతో ఉన్నారు.

## భూ భారతి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** పెండింగ్లో ఉన్న భూ భారతి ధరఖాస్తులు త్వరగతిన పరిష్కరించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు..ఆదివారం కల్వకుర్తి తహసిల్దార్ కార్యాలయంలో కల్వకుర్తి రెవిన్యూ డివిజన్ పరిధిలోని మండలాల తహసీల్దార్లతో భూ భారతి దరఖాస్తులపై కల్వకుర్తి ఆర్డిఓ శ్రీను తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూ భారతి ద్వారా భూమి వివాదాలు తగ్గి రైతులకు, భూ యాజయానులకు శాశ్వత న్యాయం జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. భూ దరఖాస్తుల తిరస్కరిస్తే కారణాలను రాతపూర్వకంగా ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కల్వకుర్తి రెవిన్యూ డివిజన్ పరిధిలోని కల్వకుర్తి, వెల్దండ, వంగూరు, ఊర్కోండ, చారకొండ మండలాల్లో 73 రెవిన్యూ గ్రామాల నుండి 3126 దరఖాస్తులు వచ్చాయని, 2040 దరఖాస్తులకు నోటీసులు అందజేయడం జరిగిందని, 1846 దరఖాస్తులను ఆమోదించడం, 1280 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని ఆర్డీవో శ్రీను జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో తహసిల్దారులు, తదితరులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్ లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**ఆత్మకూరు, జూలై 20(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు.. ఇందిరమ్మ ఇళ్ల పురోగతి , వార్డుల్లో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు.. ప్రజా ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీలు ఒక్కొక్కటిగా అమలు అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి పై క్షేత్రస్థాయిలో మార్నింగ్ వాక్ లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పురోగతిని,వార్డుల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కార దిశగా కాలనీలో క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు ఎక్కడికి వచ్చాయో లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తే త్వరితగతన బిల్లులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కావలసిన ఇసుక పట్ల అధికారులు పర్మిషన్ ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వంలో ఎవరికి ఇల్లు రాలేదని ఈ ప్రభుత్వంలో ప్రతి అర్హునికి



ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరిగిందని,మొదటి విడతగా ఆలేరు నియోజకవర్గంలో 3500 ఇల్లు ఇవ్వటం జరిగిందన్నారు. అదేవిధంగా, ఇందిరమ్మ ఈ ప్రజాప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వటం జరిగిందన్నారు. అదే విధంగా పలు కాలనీల్లో ఇందిరమ్మ ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు లేవని వాటిని పరిశీలించి విద్యుత్ కనెక్షన్స్ ఇవ్వాలని అధికారులకు సూచించారు..

# ఘనంగా మహిళా శక్తి సంబరాలు.. బోనమెత్తిన మహిళలు

**మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట.. మహిళల అభ్యున్నతి లక్ష్యంగా జిల్లా యంత్రాంగం కృషి**

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**మహిళాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలు అమలు చేస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని సి కె ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాలకు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏ పథకం మొదలుపెట్టినా ముందు మహిళలకే ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో పాటు 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ.500లకే వంట గ్యాస్ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు కూడా మహిళల పేరు మీదనే ఇస్తున్నామన్నారు. బ్యాంకు లింకేజీ ద్వారా తీసుకున్న రుణాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మహిళలను ఆర్థిక బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. కరెంటు ఉత్పత్తి చేసేందుకు కూడా సోలార్ పవర్ ప్లాంట్లు ఇచ్చిందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనేదే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట: జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఇందిరా మహిళా శక్తి సంబరాలు పండుగ వాతావరణంలో జరుపుకోవడం ఎంతో సంతోషకరమని, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తోందని, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాగర్ కర్నూలు జిల్లాలో 5000 మంది మహిళలకు ఇందిరా మహిళా శక్తి ద్వారా బ్యాంకులో రుణాలు పొంది, వివిధ రకాల వ్యాపారాల్లో రాణిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాలకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్ కుట్టించడం ద్వారా విద్యార్థులకు సరైన కొలతలతో యూనిఫామ్ విద్యార్థులు ధరించడం మహిళల పనులకు నిదర్శనం అని కలెక్టర్ ఈ సందర్భంగా కొనియాడారు. నాగర్ కర్నూలు జిల్లాలో మహిళా సంఘాల ద్వారా 77 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా 80 వేల మంది రైతులతో 33 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి కోటి రూపాయల కమిషన్ ను మహిళా సంఘాలు తీసుకోవడం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లాలో మహిళా సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంటును ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా నాలుగు ప్రదేశాల్లో మహిళా సంఘాలకు పెట్రోల్ పంపులు ఏర్పాటు చేయడంతో నెలకు 5 లక్షల వరకు లాభాలను పొందే విధంగా ప్రభుత్వం మహిళలకు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఆర్టీసీ బస్సులకు కూడా మహిళలే యజమానులు కాబోతున్నారని కలెక్టర్ తెలిపారు. ఇళ్లు నిర్మించుకునే స్తోమత లేని ఇందిరమ్మ లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా లోన్లు ఇప్పిస్తున్నామని పేర్కొన్నారు. మరింత మంది మహిళలను స్వయం సహాయక సంఘాల్లో నమోదు చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. అనంతరం కల్వకుర్తి నియోజకవర్గం లో 2500 రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు, 5800 మంది పేర్లను రేషన్ కార్డుల్లో నమోదు చేయడం జరిగిందని, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని 57 స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 5.47 కోట్ల రూపాయల చెక్కును,1387 మంది స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు 1.57 కోట్ల రూపాయల చెక్కును, 14 మంది సభ్యుల 6.88 లక్షల రూపాయల లోన్ బీమా చెక్కులను, కల్వకుర్తి నియోజకవర్గానికి మంజూరైన నూతన రేషన్ కార్డులను, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లు మహిళ స్వయం సహాయక సభ్యులకు అందజేశారు. అంతకుముందు మహిళా సంఘాల పలువురు మహిళలు తాము సాధించిన ఆర్థిక ప్రగతి, వ్యాపార అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు పిడి రాజేశ్వరి, కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, కల్వకుర్తి నియోజకవర్గం మండలాల తాహసిల్దార్లు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, అత్యధిక సంఖ్యలో మహిళా సంఘాల సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.





# ఈ నెల 23,24 న హాలో బీసీ చల్లో ఢిల్లీ జయప్రదం చేయండి

- **జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి**

**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ):** ఈ నెల 23,24 న హాలో బీసీ చల్లో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి పిలుపునిచ్చారు. నిన్న ఖమ్మంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయనవరపు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కృష్ణమాచారి మాట్లాడుతూ ఈ నెల 23,24 తేదీల్లో ఢిల్లీ వేదికగా జంతర్ మంతర్ ధర్నా కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు రాజ్య సభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో బీసీలకు చట్టసభల్లో 50% రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో జనాభాలో కులగణన చేపట్టాలని ఇంకా అనేక బీసీ డిమాండ్స్ తో జరిగే ఈ కార్యక్రమంలో అన్ని రాష్ట్రాల నుండి బీసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మోడేపల్లి కోరారు. జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా నుండి చల్లో ఢిల్లీ కార్యక్రమానికి అధిక సంఖ్యలో వెళ్తున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయేన పుల్లారావు జిల్లా మహిళా అధ్యక్షురాలు నలమాస సుగుణ ఖమ్మం టౌన్ అధ్యక్షుడు గద్దె వెంకటరామయ్య ప్రదాన కార్యదర్శి నాగయ్య కల్లూరు మండల ప్రధాన కార్యదర్శి మోడేపల్లి వెంకటాచారి నాయకులు పులుసు అశోక్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి వినతిపత్రం అందజేత

**ఆత్మకూర్, జూలై 20(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య కి, ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేయబడింది. ఈ సందర్భంగా విప్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు యాస సుభాష్, పట్టణ అధ్యక్షుడు లోడి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిత్తర్ల అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోలుగూరీ రాజు, రాచమల్ల ప్రసాద్, చేపూరి సోమేశ్వర్ సాయి,బీసు భాస్కర్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



# తుది శ్వాస వరకు ప్రజల కోసమే పని చేస్తా

- **పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ**
- **రాజారంలో కాంగ్రెస్ పార్టీని వీడిన నలభై కుటుంబాలు కందాళ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరిక**

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):**కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంన్నర కాలంలోనే కాంగ్రెస్ నాయకులు అధికార పార్టీని వీడి ప్రతిపక్ష పార్టీలో చేరుతున్నారంటే ఆ పార్టీ పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతకు నిదర్శనమని పాలేరు మాజీ శాసన సభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని రాజారం గ్రామంలో అధికార పార్టీకి చెందిన నలభై కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి ఆదివారం పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాభి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కందాళ మాట్లాడుతూ తన ఆశయం ప్రజా సేవని తుది శ్వాస వరకు ప్రజల కోసమే పని చేస్తానని చెప్పారు. ఐదేళ్లు ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో పార్టీలకి కులాలకు అతీతంగా అవకాశం ఉన్నంత వరకు ప్రజల సంక్షేమం కోసం పని చేశానని తెలిపారు డబుల్ బెడ్ రూం ఇండ్లు సంక్షేమ పథకాలు విద్యార్థుల ఉన్నత చదువులు పాఠశాలలు ఆలయాలు నిర్మాణం కోసం పార్టీలు చూడకుండానే సాయం అందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సాధారణంగా నాయకులు అధికార పార్టీలోకి ఆకర్షితులవ్వడం సర్వ సాధారణం కాని గత అసెంబ్లీ పార్లమెంట్



ఎన్నికల్లో పాలేరు ఎమ్మెల్యే స్థానిక మంత్రి ఎంపీ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన రాజారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీని వీడుతున్నారంటే కాంగ్రెస్ పార్టీ నాయకత్వం పై పాలన పై ఆ పార్టీ వారు ఎంత వ్యతిరేకతతో ఉన్నారో తెలిసిపోతుందన్నారు. అధికార పార్టీని వీడి బిఆర్ఎస్ లో చేరడం రాబోయే ఎన్నికల గెలుపుకి నాంది అని తెలియజేశారు. పార్టీలో చేరిన వారు ఎలాంటి భయ భ్రాంతులకి గురికావాల్సిన అవసరం లేదని కందాళ ఉపేందర్ రెడ్డి అండగా ఉంటాడని అర్ధరాత్రి ఫోన్ చేసిన స్పందిస్తానని వారికి హామీ ఇచ్చారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ల జిల్లా ఫోరం అధ్యక్షుడిగా చందుపట్ల రాజిరెడ్డి



- **సహకరించినమార్కెట్ కమిటీల చైర్మన్ లకు ప్రత్యేక ధన్యవాదాలు : రాజిరెడ్డి**

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** ఆదివారం నర్సంపేట మార్కెట్ నందు వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ల సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ మీటింగ్ లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మార్కెట్ కమిటీ చైర్మన్ లందరూ పరకాల మార్కెట్ చైర్మన్ అయినటువంటి చందుపట్ల రాజిరెడ్డి ని ఏకగ్రీవంగా ఉమ్మడి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. గౌరవ అధ్యక్షుడిగా గంట సంజీవరెడ్డి, జనరల్ సెక్రెటరీగా బనుక శివరాజ్, ఉపాధ్యక్షులుగా రేగా కళ్యాణి, రావుల హరీష్ రెడ్డి, ఇస్లావత్ సుధాకర్ కార్యదర్శిగా నల్ల ఆండాలు ఎన్నిక కావడం జరిగినది. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా చైర్మన్ ల ఫోరం అధ్యక్షుడు చందుపట్ల రాజిరెడ్డి గారు మాట్లాడుతూ తన ఎన్నికలకు సహకరించిన జిల్లాలోని అన్ని మార్కెట్ కమిటీల చైర్మన్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది, వరంగల్ జిల్లాలోని మార్కెట్ ల యొక్క సమస్యలు పరిష్కారానికి మరియు అభివృద్ధి కొరకు అందరీ సహాయ సహకారాలు మరియు సూచనలు తీసుకుంటూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ



తీసుకుంటూ ముందుకు సాగుతానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, జనగామ చైర్మన్ బనుక శివరాజ్, చిట్యాల చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, ఆత్మకూరు చైర్మన్ బీరం సునందా సుధాకర్ రెడ్డి, ములుగు చైర్మన్ రేగ కళ్యాణి, స్టేషన్ఘన్పూర్ చైర్మన్ జూలకుంట్ల లావణ్య, మహబూబాబాద్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, నెక్కొండ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కొడకండ్ల చైర్మన్ నల్ల ఆండాలు, పాలకుర్తి చైర్మన్ లావుడియ మంజుల, చర్యాల చైర్మన్ నల్ల నాగుల శ్వేత, తొర్రూర్ చైర్మన్ హనుమాన్ల తిరుపతి రెడ్డి, భూపాలపల్లి చైర్మన్ గుంటొజు కిష్టయ్య, వర్ధన్నపేట వెంకటయ్య పాల్గొనడం జరిగింది.